

# మహాత్మా జ్యోతిబా పూలే

## తెలంగాణా వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ



బీసీ వర్గాలకు వరం...
మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు జూన్ 12వ తేదీన 119 గురుకుల పాఠశాలలు లాంఛనంగా ప్రారంభం కానున్నాయి. దేశంలో ఎక్కడా లేని విధంగా బీసీ విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో నాణ్యమైన విద్యను తెలంగాణ ప్రభుత్వం అందించనుంది. బీసీ వర్గాల కలలను సాకారం చేసేందుకు మరియు వారిని విద్యలో మేటిగా తీర్చి దిద్దేందుకు **రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు** 119 బీసీ గురుకుల పాఠశాలలను ప్రకటించారు. బీసీ విద్యార్థులు ప్రపంచ స్థాయి పోటీకి తట్టుకునే విధంగా ఈ గురుకులాల్లో ఆంగ్ల మాధ్యమంలో విద్య ఉంటుంది. ఈ నెల 12 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 119 బీసీ గురుకుల పాఠశాలల (56 బాలురు, 63 బాలికలు) ప్రారంభంతో 28,560 మంది విద్యార్థులకు లబ్ది చేకూరనుంది. వచ్చే నాలుగేళ్లలో 76 వేలకు చేరనున్న విద్యార్థుల సంఖ్య. 5,6,7 తరగతులలో గురుకులాలు ప్రారంభం రానున్న నాలుగేళ్లలో ఈ గురుకులాలను ఇంటర్ స్థాయికి అప్‌గ్రేడ్ చేయనున్నాం. ప్రతి పాఠశాలలో 240 మంది విద్యార్థులు ఉంటారు. ఈ పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్‌లతో పాటు అన్ని మౌలిక సదుపాయాలను కల్పించనున్నాం.



### తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు కల్పించే ఉచిత సౌకర్యాలు:

- 63 బాలికల గురుకులాలలో 15120 సీట్లు
  56 బాలుర గురుకులాలలో 13440 సీట్లు
- పౌష్టికమైన ఆహార సదుపాయాలు
- ఇంగ్లీష్ మీడియంలో బోధన
- పాఠ్య పుస్తకాలు మరియు నోటు పుస్తకాలు
- విద్యార్థులు చదువు, ఆటపాటలు మరియు అనుబంధ కార్యక్రమాలలో పాల్గొనునట్లు ప్రోత్సహించుట
- ప్రతి విద్యార్థికి 3 జతల దుస్తులు, ట్రాక్ సూట్ సరఫరా
- నాణ్యమైన విద్య కొరకు కంప్యూటర్ ల్యాబ్స్ ఏర్పాటు
- ప్రతి విద్యార్థికి బెడ్డింగ్ మెటీరియల్ సరఫరా






- 2012 వ సంవత్సరములో ప్రభుత్వము మహాత్మా జ్యోతిబా పూలే ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థను ఏర్పాటు చేసినది.
- తెలంగాణా రాష్ట్రము ఏర్పడిన తదుపరి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే ఉద్దేశ్యముతో 2014 సంవత్సరము జులై నెలలో మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణా వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థను ఏర్పాటు చేయడమైనది.
- ప్రస్తుతము ఈ విద్యాలయాల సంస్థ ఆధ్యర్యములో
  - 23 గురుకుల పాఠశాలలు (13 బాలురకు, 10 బాలికలకు) పనిచేయుచున్నవి. అందులో ఒకటి మత్స్యకారుల విద్యార్థులకై కేటాయించ బడినది.
  - 13 గురుకుల జూనియర్ కళాశాలలు (7 బాలురకు, 6 బాలికలకు) పనిచేయుచున్నవి.
  - ఒక గురుకుల మహిళా డిగ్రీ కళాశాల పనిచేయుచున్నది.
- ఇవి కాక 2017-18 సంవత్సరము నుండి 6 గురుకుల జూనియర్ కళాశాలలు ప్రారంభించబడును
- 2016-17 సంవత్సరములో జరిగిన ప్రవేశాలు

| | | |
|---|---|---|
| ➢ గురుకుల పాఠశాలలు | - | 8282 |
| ➢ గురుకుల జూనియర్ కళాశాలలు | - | 1681 |
| ➢ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలు | - | 321 |
| | **మొత్తము** | **10284** |



## ప్రభుత్వము కొత్తగా మంజూరు చేసిన 119 పాఠశాలలు

ఒక్కొక్క అసెంబ్లీ నియోజకవర్గమునకు ఒక్కొక గురుకుల పాఠశాల చొప్పున 119 గురుకుల పాఠశాలలు మంజూరు చేసినది. అందులో 56 బాలురకు, 63 బాలికలకు మంజూరు చేసినది.

ఈ సందర్భంగా తెలియచేయునది ఏమనగా గురుకుల పాఠశాలలకు కావలసిన భవనములు మరియు భూమి గుర్తించు ప్రక్రియ పురోగతిలో ఉన్నది.

ఈ గురుకుల పాఠశాలలకు కావలసిన వంట సామగ్రి, మంచాలు, కుర్చీలు, బల్లలు మరియు ఇతర సామగ్రి కొనుగోలు చేయుటకు తగు చర్యలు తీసుకొనబడినవి. అవి చివరి దశలో ఉన్నవి.

### 2017-18 సంవత్సరములో లబ్ధి పొందు విద్యార్థినీ విద్యార్థులు

- 2017-18 సంవత్సరములో 41863 విద్యార్థినీ విద్యార్థులు లబ్ధి పొందుదురు
- తదుపరి 4 సంవత్సరములలో లబ్ధి పొందు విద్యార్థినీ విద్యార్థుల సంఖ్య 76000 కు పెరుగును.
- ఈ విద్యా సంవత్సరము నందు ప్రారంభించు గురుకుల పాఠశాలలు అన్నీ రాబోయే 4 సంవత్సరములలో ఆటోమాటిక్ గా గురుకుల జూనియర్ కళాశాలలు గా అప్ గ్రేడ్ చేయబడును.







## మార్చి 2017 నందు జరిగిన పదవ తరగతి పరీక్షా ఫలితాలు

వెనుకబడిన తరగతుల గురుకుల విద్యాలయాల సంస్థ నుండి 1079 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షకు హాజరు కాగా 1021 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

రాష్ట్ర ఉత్తీర్ణతా శాతము 84.15 ఉండగా వెనుకబడిన తరగతుల గురుకుల విద్యాలయాల సంస్థ ఉత్తీర్ణతా శాతము 94.62 గా ఉండటం విశేషం.

అన్ని గురుకుల విద్యాలయాల సంస్థల కన్నా వెనుకబడిన తరగతుల గురుకుల విద్యాలయాల సంస్థ ఉత్తీర్ణతా శాతము ఎక్కువగా ఉన్నది.

ఈ విద్యాలయాల సంస్థ యొక్క 18 గురుకుల పాఠశాలల నుండి విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 4 గురుకుల పాఠశాలలు 100 శాతము ఉత్తీర్ణత సాధించినారు.









## 2017 మార్చిలో నందు జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలు

### సీనియర్ ఇంటర్మీడియట్

సీనియర్ ఇంటర్మీడియట్ నందు 339 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 315 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినారు. రాష్ట్ర ఉత్తీర్ణతా శాతము 67 ఉండగా వెనుకబడిన తరగతుల గురుకుల విద్యాలయాల సంస్థ ఉత్తీర్ణతా శాతము 92.92 గా ఉన్నది.

### జూనియర్ ఇంటర్మీడియట్

జూనియర్ ఇంటర్మీడియట్ నందు 1211 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 914 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినారు. రాష్ట్ర ఉత్తీర్ణతా శాతము 57 ఉండగా వెనుకబడిన తరగతుల గురుకుల విద్యాలయాల సంస్థ ఉత్తీర్ణతా శాతము 74.47 గా ఉన్నది.

## ఈ విద్యా సంస్థల ప్రవేశములలో అమలవుతున్న రిజర్వేషన్లు

- ఈ సంస్థ యందలి విద్యాసంస్థలలో ప్రవేశములు ఈ క్రింది విధముగా జరుపబడును

| | | |
|---|---|---|
| BC-A | - | 20% |
| BC-B | - | 28% |
| BC-C | - | 03% |
| BC-D | - | 19% |
| BC-E | - | 04% |
| SC | - | 15% |
| ST | - | 06% |
| EBC | - | 02% |
| Orphans | - | 03% |



- అదే విధముగా మత్స్యకారుల విద్యా సంస్థలలో ప్రవేశములు ఈ క్రింది విధముగా జరుపబడును

| | | |
|---|---|---|
| Fishermen | - | 46% |
| BC-A | - | 07% |
| BC-B | - | 10% |
| BC-C | - | 01% |
| BC-D | - | 07% |
| BC-E | - | 04% |
| SC | - | 15% |
| ST | - | 06% |
| EBC | - | 01% |
| Orphans | - | 03% |



2017-18 సంవత్సరమునకు బి.సి. గురుకుల విద్యా సంస్థలలో ప్రవేశములు ఈ క్రింది విధముగా జరుపబడుచున్నవి

## 5 వ తరగతి ప్రవేశములు

5 వ తరగతికి సాంఘిక సంక్షేమ గురుకుల సంస్థ నిర్వహించు ఉమ్మడి ప్రవేశ పరీక్షల ద్వారా 11520 విద్యార్థినీ విద్యార్థులను చేర్చుకోబడును.

## 6,7 వ తరగతి ప్రవేశములు

6,7 వ తరగతికి ఈ సంస్థ నిర్వహించు ప్రవేశ పరీక్షల ద్వారా 19040 విద్యార్థినీ విద్యార్థుల ను చేర్చుకోబడును.

## జూనియర్ కళాశాలల కు మరియు మహిళా డిగ్రీ కళాశాలలకు ప్రవేశములు

జూనియర్ కళాశాలలకు మరియు మహిళా డిగ్రీ కళాశాలలకు ఈ సంస్థ నిర్వహించు ప్రవేశ పరీక్షల ద్వారా 3280 విద్యార్థినీ విద్యార్థుల ను చేర్చుకోబడును.



## సౌకర్యములు

- బీసీ గురుకుల పాఠశాలలో ఇంగ్లిష్ మీడియం మాధ్యమంలో బోధన జరుగుచున్నది.
- విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించుటకు వార్షిక విద్యా కేలండరు అమలు చేయబడుచున్నది.
- కంప్యూటర్ విద్య కొరకు కంప్యూటర్ ల్యాబులు ఏర్పాటు చేయడమైనది.
- విద్యార్థులు చదువు, ఆటపాటలు మరియు అనుబంధ కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రోత్సహించబడుచున్నారు.
- నాణ్యమైన విద్య అందించుటకు Digital Class Rooms ఏర్పాటు చేయడమైనది.

| Sl.No. | Name of Dist. | Residential School | | Residential Jr. Colleges | |
|---|---|---|---|---|---|
| | | Boys | Girls | Boys | Girls |
| 1 | Jogulamba Gadwal | 1 | 1 | 0 | 0 |
| 2 | "Mahabub-nagar" | 2 | 2 | 0 | 0 |
| 3 | Nagarkurnool | 2 | 5 | 0 | 2 |
| 4 | Wanaparthy | 1 | 1 | 1 | 0 |
| 5 | Medchal | 2 | 3 | 0 | 0 |
| 6 | Rangareddy | 5 | 3 | 1 | 0 |
| 7 | Vikarabad | 3 | 2 | 1 | 0 |
| 8 | Hyderabad | 8 | 7 | 0 | 0 |
| 9 | Medak | 3 | 2 | 1 | 0 |
| 10 | Sangareddy | 1 | 4 | 0 | 1 |
| 11 | Siddipet | 3 | 2 | 1 | 1 |
| 12 | Kamareddy | 2 | 2 | 0 | 0 |
| 13 | Nizamabad | 4 | 2 | 1 | 0 |
| 14 | Adilabad | 1 | 2 | 0 | 1 |
| 15 | Asifabad | 1 | 1 | 0 | 0 |
| 16 | Mancherial | 2 | 2 | 1 | 0 |
| 17 | Nirmal | 2 | 1 | 0 | 0 |
| 18 | Jagtial | 2 | 1 | 0 | 0 |
| 19 | Karimnagar | 2 | 4 | 0 | 1 |
| 20 | Paddapalle | 1 | 2 | 0 | 0 |
| 21 | Rajanna Sircilla | 1 | 1 | 0 | 0 |
| 22 | Jangaon | 1 | 1 | 0 | 0 |
| 23 | Jayashanker Bhupalapalle | 2 | 1 | 0 | 0 |
| 24 | Mahabubabad | 2 | 1 | 0 | 0 |
| 25 | Warangal Rural | 1 | 2 | 1 | 0 |
| 26 | Warangal Urban | 3 | 3 | 1 | 0 |
| 27 | Bhadradri | 2 | 3 | 0 | 0 |
| 28 | Khammam | 2 | 5 | 1 | 1 |
| 29 | Nalgonda | 4 | 4 | 2 | 0 |
| 30 | Suryapet | 4 | 4 | 2 | 0 |
| 31 | Yadadri | 1 | 1 | 0 | 0 |
| | **Total** | **69** | **73** | **12** | **7** |

*One Residential Degree College for Women is functioning at Wargal, Siddipet.







## డైట్ ఛార్జీలు

- 7 వ తరగతి విద్యార్థులకు నెలకు రూ. 950/-
- 8 వ తరగతి నుండి 9 వ తరగతి విద్యార్థులకు నెలకు రూ. 1050/-
- ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ విద్యార్థులకు నెలకు రూ. 1400/-

## ఇతర సదుపాయములు

- ప్రతి విద్యార్థికి 3 జతల దుస్తులు (Uniform), ట్రాక్ సూట్, నోట్ పుస్తకాలు ఉచితముగా సరఫరా చేయబడుచున్నది.
- అదే విధముగా ప్రతి విద్యార్థికి బెడ్డింగ్ మెటీరియల్ సరఫరా చేయబడుచున్నది.
- ప్రతి విద్యార్థికి 2 జతల షూ్యస్ 3 జతల సాక్స్ ఇవ్వబడును.

## కాస్మోటిక్ ఛార్జీలు (నెలకు)

- బాలురకు రూ. 50/-
- బాలికలకు రూ. 55/- 5 వ తరగతి నుండి 7 వ తరగతి వరకు.
- 8 వ తరగతి ఆపైన బాలికలకు రూ. 75/-
- ప్రతి బాలుడికి రూ. 12/- చొప్పున హెయిర్ కటింగ్ నిమిత్తము.

## పాఠ్య పుస్తకాలు

గురుకుల పాఠశాలలు మరియు జూనియర్ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు మరియు నోటుబుక్కులు ఉచితముగా ఇవ్వబడును.







**మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణా వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ**

**జోగు రామన్న,**
అటవీ శాఖ, బీసీ సంక్షేమ శాఖ మాత్యులు &
చైర్మన్ - బీసీ రెసిడెన్షియల్ స్కూల్స్

**జి. అశోక్ కుమార్, IAS**
ప్రిన్సిపల్ సెక్రెటరీ & వైస్ చైర్మన్ - బీసీ రెసిడెన్షియల్ స్కూల్స్

**మల్లయ్య భట్టు,**
సెక్రెటరీ - బీసీ రెసిడెన్షియల్ స్కూల్స్